రోడ్డుపై గుంతను పూడ్చేదెప్పుడు?

మేడ్చల్–కిష్టాపూర్ రోడ్డులో ఏర్పడిన గుంత

మేడ్చల్, మే 18: మేడ్చల్–కిష్టాపూర్ దారిలో మిషన్ భగీరథ పైపు లీకేజై ఏడాది కావస్తున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడింది. నిరంతరంగా పైపు లీకేజీతో చిన్నగా ఏర్పడిన గుంత ఇప్పుడు పెద్దగా మారింది. రెండేండ్ల క్రితం 'సమస్తే తెలంగాణ' వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీటిపై కథనాన్ని ప్రచురించడంతో స్పందించిన మిషన్ భగీరథ అధికారులు మరమ్మతుకు పూనుకున్నారు. అయితే మరమ్మతు పనులు సరిగా చేయకపోవడంతో కొన్ని రోజులకే మళ్లీ లీకేజీ ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాన్ని సరి చేయడానికి అధికారులు ముందుకు రావడం లేదు. ఈ మధ్య మిషన్ భగీరథ నీటి సరఫరా తగ్గిందో ఏమో తెలియదు కానీ నీటి లీకేజీ మాత్రం ఆగిపోయింది. ప్రతి రోజూ వేల సంఖ్యలో బైకులు, కార్లు తిరిగే రోడ్డుపై పెద్ద గుంత ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎంతో బైక్‌పై నుంచి పడి గాయాలపాలైన ఘటనలు ఎన్నో ఉన్నాయి. అంతేగాకుండా తెలియకుండా వేగంగా వచ్చే వాహనాలు గుంతలు పడిపోవడంతో దెబ్బతింటున్నాయి. స్థానికులు, వాహనదారులు గుంతలను పూడ్చి, రోడ్డును ఎప్పుడు బాగు చేస్తారని ఎదురుచూస్తున్నా పట్టించుకున్న పాపానపోవడం లేదు. పలుమార్లు పత్రికల్లో కథనాలు ప్రచురితమైన అధికారులు చలనం రావడం లేదు. ప్రజా ఇబ్బందులను గుర్తించి, వెంటనే రోడ్డుకు మరమ్మతు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

యువతకు స్ఫూర్తి మారోజు వీరన్న

జవహర్‌నగర్, మే 18: బహుజనుల హక్కుల కోసం ఉద్యమించిన మారోజువీరన్న పోరాట పటిమ యువతకు స్ఫూర్తిదయాకమని జవహర్‌నగర్ విశ్వబ్రహ్మణ సంఘం జేఏసీ అధ్యక్షుడు మారోజు సోమాచారిఅన్నారు. కార్పొరేషన్‌లోని విశ్వబ్రహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మారోజు వీరన్న వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం వీరన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సోమాచారి మాట్లాడుతూ మారోజు వీరన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్ పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాషపల్లి రమేష్‌చారి, రమేష్‌బాబు, యాకస్వామి, పరశురామ్, రామదాసు, సదానందచారి, దయాకర్‌చారి, గాలయ్య, పుల్లయ్య, ఆంజనేయులు, సత్యంచారి, సూర్యచారి తదితరులు పాల్గొన్నారు.

మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జవహర్‌నగర్ విశ్వబ్రహ్మణ సంఘం జేఏసీ నాయకులు

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ హోల్‌సెల్ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాపసభలో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు

నివాళులర్పిస్తున్న కార్పొరేటర్‌బన్నాల గీతాప్రవీణ్

- రాజిరెడ్డి దశదిన కర్మకు హాజరైన ప్రముఖులు
- ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యేలక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు, అభిమానులు, ప్రజలు

బండారి రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయం

చర్లపల్లి, మే 18 : ఉప్పల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ బండారి రాజిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ హోల్‌సెల్ కురగాయల మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన నాయకుడిగా స్వర్గీయ రాజిరెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు కుషాయిగూడ కురగాయల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ హోల్‌సెల్ కూరగాయల మార్కెట్ కమిటీ సభ్యులు సాయిబాబాయాదవ్, దేవేందర్‌గౌడ్, అశోక్‌గౌడ్, బాబు గౌడ్, తిలక్, బాబ్లు, వెంకటేశ్, రఘు గౌడ్, అంజి, రహీంలతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాప్రా: కాప్రా సమీపంలోని చీర్యాల బండారి వ్యవసాయక్షేత్రంలో ఆదివారం జరిగిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత బండారి రాజిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ మంత్రులు, రాష్ట్ర ప్రముఖులు, వివిధపార్టీల నేతలు, కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో అభిమానులు,ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. రాజిరెడ్డి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, వారి సోదరులు, కుటుంబసభ్యులను పరామర్శించారు.

ఉప్పల్: చీర్యాల్‌లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారి రాజిరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆదివారం హాజరై ఘనంగా నివాళులర్పించారు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్, జగన్ ,శ్రీనివాస్,బాలు,పుష్పరాజ్‌శ్యామ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

హిమాయత్ నగర్ ,మే18: అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో డి మాండ్ చేశారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని ఆరోపించారు. ప్రభు త్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాలను ప్రోత్స హిస్తూ కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయని అన్నా రు. అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో పాటు ఉపాధి అవకాశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనాలు కార్మికులకు అందే లా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.

నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణస్వీకారం

కాప్రా, మే 18: మారుతీనగర్, జమ్మిగడ్డకాలనీకి 2025–2027 సంవత్సరాలకు గాను ఎన్నికైన నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కాలనీలోని సాయిబాబా గుడిలో ఆదివారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ నూతన అధ్యక్షులుగా చంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, కోశాధికారిగా వెంకటేశ్వరరాజు, గౌరవ అధ్యక్షులుగా రాధాకృష్ణ, రవి, నరసింహారెడ్డి, మల్లేష్‌గౌడ్,హరిబాబు, సలహాదారులుగా ఆంజనేయులు,భాస్కర రావు,లక్ష్మీదేవి,బోడయ్య, ఉపాధ్యక్షులుగా ఖాసీంవలి, శిరీషారెడ్డి, ఏకనాథ్, జాయింట్ సెక్రెటరీగా దేవేందర్‌రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రెటరీగా శాన్, ఈసీ సభ్యులుగా సుభాన్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, సందీప్, నాయబ్‌రసూల్, నరేందర్‌రెడ్డి, పీరయ్య ఎన్నికయ్యారు. సమిష్టిగా కాలనీ అభివృద్ధి కోసం కృషిచేస్తామని అధ్యక్షప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి,సుధాకర్ తెలిపారు.

ఆకట్టుకున్న కూచిపూడి రూపకం

కొండాపూర్ : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్ లోని శిల్పారామంలో నృత్య కిన్నెర మద్దాలి ఉషగాయత్రి శిష్య బృందం ' మాతృదేవో భవ ' కూచిపూడి నృత రూపకం ప్రదర్శించారు. భమిడిపల్లి నరసింహామూర్తి సత్య, కృత, త్రేత , ద్వాపర, కలియుగాల్లో మాతృమూర్తులు పార్వతిదేవి, లీలావతి, సీత, యశోద, వకుళదేవి ప్రేమను నృతరూపకంలో ప్రదర్శించారు. కళాకారులూ వాసవి చౌదరి, రమ్య వేణి, లక్ష్మిశ్రీ, నీరజ, ఆశ్రిత షిండే, యశస్వినీశ్రీ, తన్మయి, సహస్ర, లక్ష్మి వాత్సల్య, రసజ్ఞ, లాస్యప్రియ, సురభి, చేరిష్య, ఇరా , దీక్షిత పాల్గొన్నారు.

ఆలయాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం :ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్‌లోని అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథ ఆలయ రాజగోపురాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 17: ఆలయాల్లో మౌలిక వసతులు కనిపిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్‌లోని కాశీ విశ్వనాథ ఆలయంలో ఆదివారం రాజగోపురం శిఖర ప్రతిష్ఠ పూజలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ ఆలయం ఏర్పడి 100 ఏండ్లు అవుతున్న సందర్భంగా రాజగోపురాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, దీక్షధారణం, యాగశాల ప్రవేశం దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ఠ గణపతి హోమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో రాజగోపురం ప్రతిష్ఠ దాతలు రవీంద్ర దత్త, రంజిత, జి.అనిల్ కుమార్ రోజా వేముల సతీ సమేత నవగ్రహ ప్రతిష్ఠ దాతలు గంట ప్రవీణ్, ఆలయ అధ్యక్షులు బీఎం రాజారాం, జీఎం రమేష్, ఏ.రాజు, సత్యనారాయణ, కృష్ణ, గణేష్, విజయ్ కుమార్, సువర్ణ, లక్ష్మి, శివకుమార్, మహేశ్వరి, మీనా, ఉమాదేవి, జగదీష్, వేదవత్, నవీన్, స్నేహ, భావన, ప్రణతి, ప్రశాంతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను సర్కారుబడిలో చేర్పించాలి

మేడ్చల్ రూరల్, మే 18: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని మేడ్చల్ మండలంలో నూతనకల్ గ్రామంలో ఉపాధ్యాయులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల పొటోలతో కూడిన ఫ్లెక్సీని ఏర్పా టు చేసి వినూత్న ప్రచారానికి తెరలేపారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి, ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు, ఫీజుల భారం నుంచి విముక్తి పొందండి అంటూ ప్రత్యేక కొటేషన్స్ రాసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజ య భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్, రమాదేవి గ్రామంలో పర్యటించి ఈ సంవత్సరం ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

నూతనకల్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల ఫొటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ఉపాధ్యాయులు

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న బండ్లగూడ కాలనీవాసులు

సమస్యలు పరిష్కరించాలి

మన్సురాబాద్, మే 18: సమస్యల పరిష్కారం కోసం నాగోల్ డివిజన్, బండ్లగూడ గ్రామ ప్రజలు రోడ్డెక్కారు. నెలల తరబడిగా నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలతో పలు కా లనీల వాసులు ఇబ్బందులు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆందోళన చేశారు. బండ్లగూడ చౌరస్తా నుంచి ఆనంద్ నగర్ చౌరస్తా వరకు ఆదివారం బండ్లగూడవాసులు ర్యాలీ నిర్వహించి.. తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. యూజీడీ, మంచినీటి పైపులైన్ల లీకేజీల సమస్యపై పలు మార్లు ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సంవత్సరాల క్రితం వేసిన పైప్‌లైన్లను మార్చి రోజురోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన లైన్లను ఏర్పాటు చేయాలని కోరినప్పటికీ పరిష్కారం లభించడం లేదన్నారు. ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని బండ్లగూడ వాసు లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టు రవీందర్ గౌడ్, తూర్పాటి ధనరాజ్, సత్యనారాయణ గౌడ్, పంగా శ్యామ్, రాఘవేందర్ గౌడ్, సహదేవ్, నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో జరిగిన బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న మల్లారెడ్డి, మహిళలు

ఘనంగా బొడ్రాయి పండుగ

ఘట్ కేసర్, మే 18:ఘట్‌కేసర్ పట్టణంలో బొడ్రాయి పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింఆది. గ్రామస్తులు ఆదివారం ఉదయం నుంచి బొడ్రాయి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోతారాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకలు, డప్పువాయిద్యాల మధ్య మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి వద్ద సమర్పించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ భద్రారెడ్డి, డైరెక్టర్ ప్రీతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు, వసంత, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, కడపొల్ల మల్లేష్, నాయకులు ముత్యాలు యాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్, జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగ సందర్భంగా బోనమెత్తిన ప్రీతిరెడ్డి, మహిళలు

బొడ్రాయికి పూజలు చేస్తున్న భద్రారెడ్డి తదితరులు.

వివాహిత అదృశ్యం

జవహర్‌నగర్, మే 18: అరుంధతినగర్‌లో ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వివాహిత అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం నుంచి వలస వచ్చిన శివకుమార్ నిషాద్, భార్య రాధికాదేవితో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 17న శివకుమార్ నిషాద్ పనికోసం బయటకు వెళ్లగా... రాధికదేవి(22) ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఆమెకు ఫోన్ చేయగా స్పందించలేదు. సొంత గ్రామం గోరఖ్‌పూర్‌లోని బంధువులకు ఫోన్ చేయగా అక్కడికి రాలేదని తెలిపారు. దీంతో రాధికాదేవి ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

అల్లాపూర్, మే 18 : దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని అల్లాపూర్ కార్పొరేటర్ సబియా బేగం అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాకర్‌కు సూచించారు.

అంకితభావంతో ఆదర్శంగా నిలువాలి

వైద్య విద్యార్థి యాసీనాబానును అభినందిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, మే 18 : వైద్య వృత్తిలో యాసీనాబాను అంకితభావంతో స్ఫూర్తిగా ఉండాలని, ఆదర్శంగా నిలువాలని బీఆర్‌ఎస్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురానగర్‌లో నిర్వహించిన వైద్య విద్యార్థిని యాసీనాబాను అభినందన సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2025 నీట్ ఎస్ ఎస్ పరీక్షలో జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించిన యాసీనాబానును శాలువాతో సన్మానించారు. వైద్య వృత్తిలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2025 నీట్ ఎస్ ఎస్ పరీక్షలో జాతీయస్థాయిలో 11వ ర్యాంకు సాధించిన యాసీనాబాను రానున్న రోజుల్లో వైద్య వృత్తిలో ఉజ్వల భవిష్యత్‌ను రూపొందించుకుని, వైద్యులను తయారు చేసేందుకు తన తోడ్పాటును అందించాలన్నారు. కూతురును డాక్టర్‌గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషిచేసిన ఆమె తలిదండ్రులు డా.రషీద్, నర్జిన్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కాలనీలో నిర్మిస్తున్నటువంటి అష్టలక్ష్మీ సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీ బాలాజీ వెస్ట్ కౌంటీ లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పర్యటించి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రాఘువేంద్ర రావు, నాయకులు సాంబశివ రెడ్డి, సతీశ్‌రెడ్డి, మహమ్మద్ సలీం, కాలనీవాసులు హేమంత రావు, మద్దయ్య, విష్ణువర్ధన్ రావు, రాంబాబు, వెంకయ్య, నాగేశ్వర్ రావు,కోటిరెడ్డి,మురళి,నవీన్, సుకవాసి శ్రీనివాస్, భరత్,అప్పాల రాజు, బాషా, గంగాధర్, శ్రీలక్ష్మి, సుమిత్ర పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా.. అక్రమ నిర్మాణాలు

దుండిగల్ : అక్రమ నిర్మాణాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. నిర్మాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేసినా, ఇదేమని ప్రశ్నించిన నియోజకవర్గంలోని ఓ ముఖ్యనాయకుడి పేరు చెప్పి బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తున్నది. దీంతో అధికారులు వెనకడుగు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజాంపేట కార్పొరేషన్, 18వ డివిజన్ పరిధి, సాయిఅనురాగ్ కాలనీలో పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, మున్సిపాలిటీ నుంచి జీ +2 అనుమతులు పొంది ఏకంగా ఐదు, ఆరు అంతస్తులు నిర్మిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. వీటివల్ల మౌలిక వసతుల కల్పన సమస్య తలెత్తే అవకాశముందని మొత్తుకుంటున్న ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. అయితే అధికార పార్టీకి చెందిన నాయకుల పేర్లు చెప్పి నియంత్రించేందుకు వెళ్లే అధికారులపై బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తోంది.

పాత భవనంపై.. మరో రెండు అంతస్తులు

సాయి అనురాగ్ కాలనీ ప్రధాన రహదారిలో ఓ వ్యక్తి జీ +2 అంతస్తులు ఉన్న పాత భవనంపై మరో రెండు అంతస్తులు నిర్మిస్తున్నారు. పిల్లర్ల సామర్థ్యంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేసినా.. అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. భవన యజమాని సైతం ఫిర్యాదుదారులపై బెదిరింపులకు గురిచేస్తున్నాడని, తమకు నియోజకవర్గంలో ఒకరు బంధువని, మా పార్టీ అధికారంలో ఉన్నదని, మేము కూడా నిబంధనలు పాటించాలా..? అంటూ ఎదురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో స్థానికులు నిర్మాణ విషయమై రకరకాలుగా చర్చించుకుంటున్నారు. అధికారులు అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. చూద్దాం. అధికారులు పనిచేస్తారా.. అని పలువురు ఎదురుచూస్తున్నారు.

సాయి అనురాగ్ కాలనీలో రెండు అంతస్తులు అదనంగా నిర్మిస్తున్న భవనం ఇదే

యువకుడి మెడలో బంగారు చైను మాయం

వెంగళరావునగర్, మే 18 ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ యువకుడి మెడలోని బంగారు గొలుసు చోరీకి గురైన సంఘటన ఎస్‌ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు జిల్లా కేంద్రానికి చెందిన వెంకట్‌సాయి (19) అత్తాపూర్ హైదర్‌గూడ ఈశ్వర్ థియేటర్ సమీపంలో స్నేహితులతో కలిసి ఉంటూ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ నెల 16న చదువు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు సాయంత్రం 4 గంటల ప్రాంతంలో కళ్యాణ్‌నగర్ లో ఆర్టీసీ బస్సు ఎక్కి మైత్రివనం బస్టాండ్‌లో దిగాడు. కొద్ది సేపటికి తన మెడలో ఉన్న 12 గ్రాముల బంగారు చైన్ కనిపించకుండా పోయింది. దీంతో బాధితుడు ఎస్‌ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చట్టాల అమలులో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు విఫలం

హిమాయత్ నగర్ ,మే18: అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనిఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని ఆరోపించారు. ప్రభు త్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాలను ప్రోత్స హిస్తూ కార్పొరేట్ శక్తులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు.

బహిరంగ ప్రకటన

ప్రజలందరికీ తెలియజేయడమైనది ఏమనగా, శ్రీ పీసపాటి లక్ష్మీవరప్రసాద్, తండ్రి: శ్రీ P.S.R. కోటేశ్వరరావు నివాసం: డోర్.నెం. 12-7-295, C3, శాంతినివాస్, మెట్టుగూడ, సికింద్రాబాద్, వారు, తమజీవిత కాలంలో రాసిన వీలునామాను వారి మరణానంతరం శ్రీ P.V.S. సాయి మోహన్ గారు ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రిజిస్టేషన్ చేయించేందుకు సమర్పించారు. ఆ వీలునామాలో పేర్కొన్న ఆస్తులపై ఎవరైనా హక్కు, అభ్యంతరం కలిగిఉంటే, వారు ఈ నోటీసు ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోపు తమ అభ్యంతరాలను రాతపూర్వకంగా సబ్‌రిజిస్ట్రార్, ఉప్పల్ కార్యాలయానికి సమర్పించగలరు. నిర్ణీత కాలవ్యవధిలో ఎలాంటి అభ్యంతరాలు అందనట్లయితే, ఇది రిజిస్ట్రేషన్ చట్టం, 1908 ప్రకారము రిజిస్ట్రేషన్ కు అనుమతించబడును. వీలునామా ఎంక్వయిరీ : 03-06-2025 ఉదయం 11 గంటలకు, ఉప్పల్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. సంబంధిత ఆస్తి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి: ఆస్తి వివరాలు చైతన్యపురి, హైదరాబాద్: ప్లాట్ నెం. 302&303, ఆర్టీస్ శాంతి నివాస్, డో.నెం. 1-5-992 & 993, ప్లాట్లు నెం.75&76, హనుమాన్ దేవాలయం సమీపంలో, చైతన్యపురి, హైదరాబాద్. ప్లాట్ నెం. 402, ఆర్టీస్ శాంతి నివాస్, డో.నెం. 1-5-992 & 993, ప్లాట్లు నెం. 75 & 76, హనుమాన్ దేవాలయం సమీపంలో, చైతన్యపురి, హైదరాబాద్. ప్లాట్ నెం. 403, ఆర్టీస్ శాంతినివాస్, డో.నెం. 1-5-992 & 993, ప్లాట్లు నెం.75 & 76, హనుమాన్ దేవాల యం సమీపంలో, చైతన్యపురి, హైదరాబాద్. ప్లాట్ నెం: 103, ఆర్టీస్ శాంతినివాస్, డో.నెం.1-5-992& 993, ప్లాట్లు నెం.75 & 76, హనుమాన్ దేవాలయం సమీపంలో, చైతన్యపురి, హైదరాబాద్. తేది: 19-05-2025.

సం/- శ్రీమతి. ఎ. విజయ జ్యోతి, సబ్ రిజిస్ట్రార్
1వ అంతస్తు, మిహిర ఫంక్షన్ హాల్ క్రింద, శ్రీనగర్ కాలనీ, రామంతపూర్, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.